


మన నెల్లూరు

# ప్రజాతీర్పు

అక్షరమే ఆయుధం

తెలుగు దినపత్రిక

MSR TV NEWS CHANEL - 24/7

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 5 మార్చి 2024


## ఏ ముఖం పెట్టుకుని జయహో బీసీ సభకు వెళతారు

**బీసీలకు సీట్లు సాధించలేని వారికి జయహో ఎందుకు**

**టీడీపీలోని బీసీ నేతలను ప్రశ్నించిన రాష్ట్ర బీసీ సంఘం నేత ఒట్టూరు సంపత్ రాజు**

**మంగళగిరి మార్చి4 ప్రజాతీర్పు**

మంగళగిరిలో మంగళవారం జరిగే టీడీపీ జయహో బీసీ సభకు ఆ పార్టీలోని బీసీ నాయకులు, కార్యకర్తలు వెళ్లే సన్నాహాల్లో ఉన్నారని తెలుస్తోందని, ఏ ముఖం పెట్టుకొని బిసి జయహో సభకు వెళ్తారని టిడిపిలోని బీసీ నేతలను రాష్ట్ర బీసీ సంఘం నేత ఒట్టూరు సంపత్ రాజు ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం పెంచాలని ఏ వైపు ఉధృతంగా పోరాటం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆరు పార్లమెంటు స్థానాల పరిధిలో ని 35 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికి కేవలం రెండు సీట్లనే టీడీపీ బీసీలకు కేటాయించిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీపై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేయకుండా జయహో బీసీ అనడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఆలోచించండి. పార్టీ అధినాయకత్వాన్ని ప్రశ్నించేందుకు నోళ్లు తెరవండి అని ఆయన సూచించారు. తీవ్ర అన్యాయం జరుగుతున్న ఈ పరిస్థితుల్లో కూడా నోర్లు తెరవని వారు నాయకులుగా ఎందుకు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సుద్ధపూసలుగా ఉండటం మానండి. హక్కుల సాధన కోసం నోళ్లు తెరవండి అని ఆయన పేర్కొన్నారు. సొంత సామాజిక వర్గాల కోసం పోరాడలేని వారు వైట్ అండ్ వైట్ దుస్తులు ధరించి నాయకులమంటూ ఫోజులివ్వడం సరికాదన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ ఇప్పటికే రెండు బీసీలకు కేటాయించిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఈ రోజుకీ ఒక్క సీటు బీసీలకు ప్రకటించలేదని ఆయన పేర్కొన్నారు. ఇంత అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించకుండా మంగళగిరికి ఎలా ప్రయాణమవుతున్నారని, ఇటీవల నెల్లూరులో జరిగిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశానికి టీడీపీ నేతలు కూడా హాజరయ్యారు. తమ పార్టీ అధిష్టానం వైసీపీ కన్నా ఒక్క సీటు తక్కువ ఇచ్చినా పదవులకు రాజీనామా చేస్తామని కూడా ప్రకటించారని, రాజీనామా చేయమని మేం కోరడం లేదు. మీరు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తేవాలని మాత్రమే కోరుతున్నామని ఆయన పేర్కొన్నారు. చట్టసభల్లో ఎక్కువ మంది బీసీ.లకు కూర్చోబెట్టే ప్రయత్నం చేయమని విన్నవిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బీసీల పార్టీ అని మిగతా 3లో...

## నూర్ భాషా ఆత్మీయ సమావేశం



సలహాలు, సూచనలు స్వీకరించిన వైఎస్సార్సీపీ కార్యాలయం ఇన్చార్జ్

**విజయవాడ/తాడేపల్లి, మార్చి 04 ప్రజా తీర్పు**

విజయవాడ తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం రోజు ఉదయం రాష్ట్ర నూర్ భాషా/దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓతూరు రసూల్ సాహెబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నవరత్నాల చైర్మన్ నారాయణమూర్తి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్, ముఖ్య అతిథిగా పాల్గొని నూర్ భాషా కార్యకర్తల దగ్గర సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం వారు సభను ఉద్దేశించి ప్రసంగించారు. రానున్న ఎన్నికల్లో నూర్ భాషా సంఘీలందరూ జగన్మోహన్ రెడ్డికి మద్దతు ప్రకటించాలని వారు కోరారు. అలాగే 175 కి 175 నియోజకవర్గాలు విజయం సాధించేందుకు కృషి చేయాలని వారు నూర్ భాషా మిగతా 2లో...

## భక్తులకు ఎలాంటి లోటు లేకుండా చూడండి



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

అన్నదానానికి రూ.2లక్షలు స్వంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే...

**మర్రిపాడు మార్చి 4 ప్రజా తీర్పు.**

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని తిరునాళ్లతిప్ప వద్దనున్న దుర్గా మల్లేశ్వరస్వామి (కాశీనాయన ఆశ్రమం) దేవస్థానంలో ఈ నెల 8వ తేది నిర్వహించిన మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవానికి వేలాది మంది భక్తులు వచ్చే అవకాశముందని, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వాహకులకు సూచించారు. మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో సోమవారం మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపచేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 8వ తేది ఉదయం 5 గంటలకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, గణపతి పూజ కార్యక్రమాలతో కార్యక్రమాలు మొదలవుతాయని, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజలు, తెల్లవారుజామున 2 గంటలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి తమ స్వంత నిధులు రూ. 2లక్షలు అందచేశారు. ఎంతో ప్రసిద్ది గాంచిన తిరునాళ్లతిప్ప వద్దనున్న దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానానికి వేలాది మంది భక్తులు వచ్చేఅవకాశమున్నందున వారికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్, పోలీస్, ఇతర శాఖల అధికారుల సహాయ సహకారాలు పొంది కార్యక్రమానికి విజయవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.

### జిల్లాలో కనీసం మద్దతు ధరతో వేరుశనగ సేకరణకు

## నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

రైతులు సీఎం యాప్ లో నమోదుచేసుకోవాలి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు, మార్చి 4 ప్రజా తీర్పు:**

జిల్లావ్యాప్తంగా నేటి నుంచి వేరుశనగ సేకరణకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో కొనుగోలు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4273 ఎకరాల్లో వేరుశనగ పంటను రైతులు సాగు చేసి ఉన్నారని, ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలు మేరకు ఒక క్వింటాకు రూ.6377 కనీస మద్దతు ధరగా ప్రకటించినట్లు తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో వేరుశనగ పంట మార్కెట్ ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువ ఉన్నచో మార్క్ ఫెడ్ ద్వారా వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వేరుశనగ రైతులందరూ నేటి నుంచి ఈనెల 25 వరకు సీఎం యాప్ లో గాని, రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి గాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డిఎం పవన్ కుమార్, డిఆర్ డిఎ పి డి సాంబ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, డి సి ఓ సుధా భారతి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించి నాణ్యమైన పరిష్కారాలు



నెల్లూరు, మార్చి 4: ప్రజా తీర్పు

జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలను సత్వరమే పరిష్కరించి నాణ్యమైన పరిష్కారాలు చూపించాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్ఓ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డిపిఓ సుస్మితతో కలిసి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. వృద్ధులు, వికలాంగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అర్జీ పరిష్కారానికి నిర్దిష్ట గడువు ఉందని, అర్జీదారులు కూడా ఈ విషయాన్ని గమనించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, డిఎంహెచ్వో పెంచలయ్య, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఎస్ఈలు కృష్ణమోహన్, విజయన్, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, హౌసింగ్,మెప్మా ఐసిడిఎస్ పిడిలు నాగరాజు,రవీంద్ర, హేనా సుజన్, బీసీ, ఎస్సీ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్, తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అవసరమైన అన్ని చర్యలు సకాలంలో చేపట్టాలి



అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు, మార్చి 4 ప్రజా తీర్పు

ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులను గుర్తించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణకు అవసరమైన ఏసీలు, వాషింగ్ మిషన్, ప్రొజెక్టర్ మొదలైన పరికరాలను దాతల సహకారంతో సమకూర్చుకోవాలని సూచించారు. ఆస్పత్రిలో సైనేజ్ బోర్డుల ఏర్పాటు, ఫర్నిచర్, మరుగుదొడ్ల రిపేర్లు, తలుపుల ఏర్పాటు, ప్లంబింగ్ ఇతర అవసరమైన పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలను సకాలంలో చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, సూపరింటెండెంట్ శేషారత్నం, ఆర్ ఎం ఓ ఉషా సుందరి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈ ఈ సుధాకర్ గౌడ్, డిఈ సాంబశివరావు, నర్సింగ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, ఏవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వైసీపీ ముఖ్య నేతలు టీడీపీ చేరిక..



కావలిలో దూసుకుపోతున్న టిడిపి

ముసునూరు మార్చి 4 ప్రజా తీర్పు

ముసునూరు వైసీపీ ముఖ్య నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు.. దీనితో ముసునూరులో టీడీపీ బలం పెరగగా, వైసీపీ బలహీన పడింది.. 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు ఆధ్వర్యంలో 15వ వార్డుకు కన్నం శ్రీధర్ చౌదరి, 14వ వార్డుకు చెందిన పొదర్తి శంకర్ లు ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.. వీరికి కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. తెలుగుదేశం పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో లింగం మాల్యాద్రి, బిట్రగుంట వెంకట్రావు,కిషోర్, మందా ప్రభాకర్, బోయిన శ్రీరాములు, మర్లపాటి సీతారామయ్య, ు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

ఆత్మకూరు మార్చి 4 ప్రజా తీర్పు

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందని, ఆరోగ్యశ్రీ సేవల కిందకు రాని శారీరక రుగ్మతలకు ఈ పథకం ఆపన్నహస్తంలా నిలుస్తుందని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.సోమవారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో మర్రిపాడు మండలం సింగనపల్లికి చెందిన అనుమాలగుత్తి వెంకటయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన రూ. 1.20 లక్షల చెక్కును వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువ ఉండి వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న ఎంతో మంది నిరుపేదలకు ఈ పథం ఆదుకుని వారి ప్రాణాలను కాపాడిందని అన్నారు. అనుమాలగుత్తి వెంకటయ్యకు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని నాయకులు తమ దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించినట్లు తెలిపారు.

## ఉపాధి హామీ బహిరంగ సమావేశం

విడవలూరు, మార్చి 4ప్రజా తీర్పు

జాతీయ మహాత్మ గ్రామీన ఉపాధి హామీ పథకంలో మండలంలోని జరిగిన పనులపై గత ఐదు రోజుల నుండి సిఆర్పిలు మండలం 15 పంచాయతీల్లో తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బహిరంగ తనకి సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో ఎలాంటి అవకతవకలు జరలేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఈసీ, టి ఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ



కలిగిరి మార్చి 4 ప్రజా తీర్పు

కలిగిరి లోనే ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశం పొందుటకు సంబంధించిన నోటిఫికేషన్ ను ప్రభుత్వం జారి చేసింది. దీని ప్రకారం స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి చేరుటకు ఈ నెల 2 తేదీ నుండి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి 21 తేదీన స్థానిక ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ ఏ.శీను తెలియజేశారు. ఎన్నో వసతులతో కూడిన' సీబీఎస్సీ 'విద్యను మండలంలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.దరఖాస్తులను ఆన్లైన్లో కానీ మాపాఠశాలలో సంబంధిత సర్టిఫికెట్స్ ఇచి చేసుకోవచ్చునని దరఖాస్తు ఫీజు '' మరియు 'బీసీ' లకు 150 రూపాయలు మరియు 'ఎస్సీ' మరియు ఎస్టీ లకు 75 రూపాయలు మాత్రమే కనుక మండలంలోని విద్యార్థినీ విద్యార్థులు లేదా ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ ఏ.శ్రీనివాసులు తెలిపారు.

## రామనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన సోమిరెడ్డి



కలిగిరి మార్చి 4 ప్రజా తీర్పు

మండలంలోని సిద్దనకొండూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వింజమూరు సమితి అధ్యక్షులు జొన్నలగడ్డ రామనాయుడు ఆరోగ్యం బాగా లేక చనిపోయిన కారణంగా ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలిగిరి మండల టీడీపీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణా రెడ్డి,పలువురు టీడీపీ నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లూరి చంద్రమౌళి, అంకిరెడ్డి పాల్గొన్నారు.

## నూర్ భాషా ఆత్మీయ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

కార్యకర్తలను కోరారు. నూర్ భాషా సంక్షేమానికి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అనే పథకాల అనేక పథకాలు అమలు పరచాలని అన్నారు. మళ్లీ మీ బతుకులు బాగుపడాలంటే వైసీపీ ప్రభుత్వం వస్తేనే బాగుపడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. అలాగే నూర్ భాషా సంఘం చైర్మన్ ఓ రసూల్ మాట్లాడుతూ నూర్ భాషా సమస్యలు ఏదైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆత్మీయ సమావేశంలో ఉన్న ప్రముఖులను కోరారు. ఈ సందర్భంగా వారు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమావేశంలో టైలర్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ సుభాన్ బి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రసూల్ బి, హుస్సేన్, వినుకొండ మున్సిపల్ చైర్మన్ షకీలా, రాష్ట్రంలోని నూర్ భాషా కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లు, వార్డు సభ్యులు, సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న నూర్ భాషా దూదేకుల రాజకీయ ప్రతినిధులు, వివిధ జిల్లాల అధ్యక్షులు, నూర్ భాషా సంఘ సభ్యులు ముఖ్య నాయకులు తదితరులు హాజరయ్యారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ వితరణ



**కొండాపురం మార్చి 4 ప్రజా తీర్పు**

కొండాపురం మండలంలోని కొమ్మి గ్రామానికి చెందిన మన్నం వెంకటసుబ్బయ్య- సుజాత దంపతులు వారి మనుమడు రిషిరామ్ పుట్టిన రోజు సందర్భంగా కొమ్మి ప్రాథమిక పాఠశాలలో కేకు కట్ చేసి అందరూ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి ఆనందరావు మాట్లాడుతూ దాదాపు 15000/- రూపాయలు ఖర్చుతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు కుట్టించడం మంచి ఆలోచన అని వారి దాతృత్వాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేగా మహేష్, ఉపాధ్యాయులు గోగుల వేణుగోపాల్, అగ్రహారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**నేడు వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కళాశాలలో శిక్షణా కేంద్రం ప్రారంభం**

## వర్చువల్ గా ప్రారంభించనున్న సీఎం



**నెల్లూరు, మార్చి 4 ప్రజా తీర్పు:**

నగర పరిధిలోని వెంకటేశ్వరపురం వద్దగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిరుద్యోగ యువతకు శిక్షణ, ఉపాధి కోసం నిర్మించిన శిక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించనున్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రూ 70 లక్షలతో ఈ కేంద్రాన్ని స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించినట్లు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వినీల్ కుమార్ తెలిపారు. విశాఖ పట్నం నుంచి ముఖ్యమంత్రి ఈ కేంద్రాన్ని వర్చువల్ గా ప్రారంభించనున్నారని, ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

## పోలీసులను అడ్డుపెట్టుకొని టీడీపీ నాయకులను వేదిస్తున్న వైసీపీ ప్రభుత్వం

**నెల్లూరు మార్చి 4 ప్రజా తీర్పు**

తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ముప్పాళ్ళ విజేత నివాసంలో పోలీసులు సోదాలు చేసిన నేపథ్యంలో, నెల్లూరు రాంజీ నగర్ లోని ఆమె నివాసంలో మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీమతి తాళ్లపాక అనురాధ తో కలసి విజేత ను పరామర్శించిన అనంతరం, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని టిడిపి నాయకులను భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రయత్నిస్తుంది. అందులో భాగంగా మహిళా నాయకురాలు విజేత ఇంట్లోకి పోలీసులు తెల్లవారు జామునే ప్రవేశించి ఇల్లు అంతా సోదా చేసి,బీరువాలోని వస్తువులు తీసి పడేసి గందరగోళం చేశారు అదేవిధంగా అనేకమంది తెలుగుదేశం పార్టీ మద్దతు దారులు నివాసాల పై కూడా పోలీసులు దాడులు చేశారు. కొండనుతవ్వి ఎలుకను పట్టినట్లు చివరికి వారి సోదాల్లో విజేత నివాసం లో దొరికింది 20వేల రూపాయలు మాత్రమే అంటే ఒకరిని భయపెడితే, మిగతా టిడిపి నాయకులు అందరూ భయపడి పోతారు అనే అభిప్రాయంతో వైసిపి ప్రభుత్వం ఇటువంటి చర్యలకు ఉపక్రమించింది ఇటువంటి బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడరు.అధికారులు కూడా ప్రభుత్వం చెప్పిందానిని గుడ్డిగా చెయ్యకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

# అమంచర్లలో టీడీపీకి భారీ షాక్

**100 టీడీపీ కుటుంబాలు వైసీపీలో చేరిక**
**టీడీపీ పంచాయతీ వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల సమక్షంలో వైసీపీలో చేరిక**
**వైసీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి**
**సాదరంగా ఆహ్వానించిన వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**
**పార్టీలో చేరినవారిని మనస్ఫూర్తిగా అభినందించిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి**

**నెల్లూరు మార్చి4 ప్రజాతీర్పు**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. సోమవారం 32వ డివిజన్లో 500 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకోగా, రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామ పంచాయతీలో ఆమంచర్ల, మనవరప్పాడు, గోటువారి కండ్రిగ గ్రామాల నుండి డేగ గంగయ్య యాదవ్, పెంచలయ్య, సయ్యద్ బాబుల ఆధ్వర్యంలో రూరల్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గనేడి వెంకటేశ్వర్లు నాయుడు(జీవీఎన్) 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్సీపీలో చేరిన వారందరికి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ



అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రూరల్ వైఎస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీలు చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్ డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబినా, నాయకులు దారా వంశీ,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**– అదనపు కమిషనర్ శర్మద**

**నెల్లూరు మార్చి4 ప్రజాతీర్పు**

ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన వేదికను నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యాలయంలో డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ శర్మద పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకోసం ఎక్కువ వినతులు అందుకున్నామని, స్థలాలు, కాలువలపైన ఆక్రమణలు, జగనన్న కాలనీ స్థలాలు, టిడ్కో గృహాల కేటాయింపు, కచ్చా కాలువలు, డ్రైనేజీ సౌకర్యాలు, మంచినీటి కల్వర్టులు, నూతన రోడ్ల నిర్మాణం, ప్యాచ్ వర్క్ పనులు వంటి అంశాలపై స్పందన వేదికలో అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. స్పందన పరిష్కారాలపై ప్రతీ శుక్రవారం సమగ్ర నివేదికను అందించాలని సూచించారు. విభాగాల వారీగా రెవెన్యూ –2, ఇంజనీరింగ్ – 12, ప్లానింగ్ – 10, హౌసింగ్ – 6,



మొత్తం 30 వినతులను స్పందనలో అందుకున్నారు. అందుకున్న వినతులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని అదనపు కమిషనర్ సూచించారు. స్పందన వేదికలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, మేనేజర్, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు

# స్వామి అమ్మవార్లను దర్శించుకొన్న ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి

**బుచ్చిరెడ్డిపాళెం మార్చి4 ప్రజాతీర్పు**

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, బుచ్చిరెడ్డిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పలు శైవ క్షేత్రం సందర్శనలో భాగంగా తిరుపతి దేవదాయ ధర్మదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ శ్రీ ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి గారు సోమవారం ఉదయం జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లను దర్శించుకున్నారు. శివరాత్రికి విచ్చేయు భక్తులు సంఖ్య, ఏర్పాట్లు గురించి కార్యనిర్వహణ అధికారి వారిని అడిగి తెలుసుకున్నారు. శ్రీ స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన ఏర్పాట్లు చేయవలసిందిగా కార్యనిర్వహణ అధికారి వారికి సూచనలు చేశారు. దేవస్థాన చైర్మన్ శ్రీ మావులూరు శ్రీనివాసులు రెడ్డి గారు దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీ విరుపావర్జుల గిరికృష్ణ గారు అధికారిని ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతించి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించి శేష



వస్త్రంతో సత్కరించి, శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదములు అందజేయడం జరిగినది ఆలయ అర్చకులు వేదం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కార్యాలయ సూపరింటెండెంట్ రామకృష్ణ మరియు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏ ముఖం పెట్టుకుని జయహో బీసీ సభకు వెళతారు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకునే టీడీపీ ఎక్కువ సీట్లు మనకు ఇవ్వకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మీరు ప్రశ్నించకుండా, అధినాయకత్వాన్ని నిలదీయకుండా జయహో బీసీ అంటూ వెళ్లడం సరికాదని మా అభిప్రాయమని ఆయన అన్నారు. హక్కులను సాధించకుండా, నోళ్లు తెరవకుండా ఉంటామంటే, ఎంత వరకు కరెక్టో ఆలోచించండి అని ఆయన సూచించారు. ఇప్పటికైనా హక్కుల కోసం గళం విప్పి పార్టీ అధినాయకత్వంపై ఒత్తిడి పెంచి ఎక్కువ సీట్లు సాధిస్తారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. దయచేసి రేపు జరిగే జయహో బీసీ సభకు నెల్లూరు టీడీపీ నేతలెవరూ వెళ్లవద్దని కోరుతున్నామని ఆయన కోరారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి సభలో నేషనల్ చైర్మన్

**పెనుమూరు,మార్చి 4, ప్రజా తీర్పు**



ఎన్ హెచ్ ఆర్ సి రెండవ వార్షికోత్సవ సభ తెలంగాణ హైదరాబాదంలోని ఉస్మానియా యూనివర్సిటీ ఆడిటోరియంలో సోమవారం రెండవ ఎన్ హెచ్ ఆర్ సి రెండవ వార్షికోత్సవ సభ ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య, అలాగే ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు, అలాగే కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ బుల్లెట్ రవికుమార్, ఎన్ హెచ్ ఆర్ సి నాయకులు శివాజీ, విజయకుమార్, శరవణ తదితరులు పాల్గొన్నారు.

# నేటికి నాటి పరిస్థితులు - దుర్బర దుర్గంధంలో దామినేడు



స్వయంగా చెత్తాచెదారాన్ని శుభ్రం చేసిన పులివర్తి నాని
ఎమ్మెల్యే ప్రజలను ఓటర్లుగా కాకుండా మనుషులుగా చూడాలని హితవు

**తిరుపతి మార్చి4 ప్రజాతీర్పు**

తిరుపతి రూరల్ మండలం, దామినేడు ఇందిరమ్మ గృహాల్లో నేటికి కూడా నాటి పరిస్థితులు కొనసాగుతున్నాయని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. దామినేడు చెత్త డంపింగ్ యార్డ్ ను తలపిస్తోందని మండిపడ్డారు. పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక్క రోజు కాదు.. కాదు.. ఒక్క గంట ఇక్కడ ఉంటే ప్రజల దయనీయ పరిస్థితి తెలుస్తుందని పేర్కొన్నారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన దామినేడులో పర్యటించారు. అండర్ డ్రైనేజ్ లేకపోవడంతో మురుగునీరు రోడ్లుపై పారుతుంది. ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయింది. ఈగలు, దోమలు, పాములు, విష పురుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతుంది. అంతుచిక్కని రోగాలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తమ సమస్యలను పులివర్తి నానికి వివరించారు. అక్కడి పరిస్థితులను చూసిన ఆయన చలించిపోయారు. సొంత నిధులతో 4 జెసిబిలు, 5 ట్రాక్టర్లు, సెప్టిక్ వాటర్ ట్యాంకర్, 20 మంది పిలిపించారు. పార్టీ నేతలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ఆయనే స్వయంగా కాలువలు వ్యర్థాలను, గృహాల మధ్య ఉన్న చెత్తాచెదారం శుభ్రం చేశారు. స్వయంగా బ్లీచింగ్ చల్లారు అనంతరం అక్కడి స్థానిక కార్యకర్తల చేత బ్లీచింగ్ చల్లించి క్లోరినేషన్ చేయించార 2019లో దామినేడులో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. రెండు పుణ్యక్షేత్రాల మధ్యలో ఉన్న దామినేడు గ్రామంలోని ప్రజలను పాలకులు ఓటర్లుగా చూస్తున్నారే తప్ప మనుషులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నా నియోజకవర్గంలో సమస్యలు ఏమీ లేవని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఒకసారి దామినేడులో పర్యటించాలని సూచించారు. 2019లో ఓట్లు కోసం వచ్చిన ఎమ్మెల్యే ఆ తర్వాత కనిపించకుండా పోయారని స్థానికులు అంటుంటే బాధ వేస్తుందన్నారు. ఒక్క అవకాశం ఇస్తే దామినేడు రూపురేఖలు మార్చేస్తానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి నిర్మాణ పనులను ప్రారంభించిన రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల



**పాతవెల్లంటిలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, కొత్తవెల్లంటిలో కమ్యూనిటీ హాల్స్ ను ప్రారంభించిన వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

**నెల్లూరు మార్చి4 ప్రజాతీర్పు**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని రూరల్ మండలం పాతవెల్లంటి, కొత్తవెల్లంటి గ్రామాలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డిలతో కలిసి పాతవెల్లంటిలో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్స్, కొత్తవెల్లంటిలో కమ్యూనిటీ హాల్ ను రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పాత, కొత్తవెల్లంటీ గ్రామాలలో రూరల్ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆయా గ్రామాల ముఖ్య వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలకు చిరునవ్వుతో అభివాదం చేస్తూ రానున్న ఎన్నికల్లో ప్రజలందరికీ మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, రూరల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రతి ఒక్కరూ దీవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు గత తెలుగుదేశం ప్రభుత్వానికి నేడు అన్ని సంక్షేమ పథకాల లబ్ధి ఇంటి వద్దకే చేరుస్తున్న ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రూరల్ ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, రూరల్ వైసిపి అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, మండల వైసీపీ అధికార ప్రతినిధి లంకా రామ శివారెడ్డి, జిల్లా యూత్ నాయకులు పాతపాటి ప్రభాకర్, మహిళా నాయకురాలు రమణమ్మ పాత, కొత్తవెల్లంటి గ్రామాల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## కాణిపాకం కార్యక్రమంలో మెంబర్ దూది కాంతమ్మ మోహన్



**పెనుమూరు, మార్చి 4, ప్రజా తీర్పు**

కాణిపాకం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సోమవారం డిప్యూటీ సీఎం దేవాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ, మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈవో వెంకటేశ్వర్లు, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు, ఈ కార్యక్రమంలో పెనుమూరుకు చెందిన బోర్డు మెంబర్ దూది కాంతమ్మ మోహన్, మహిళా నాయకురాలు చింత సుబ్బ రత్నమ్మ, యాదవ సంఘం మురళి తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవులు ముస్లింలు ఐక్యతతో రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**నెల్లూరు మార్చి4 ప్రజాతీర్పు**

క్రిస్టియన్ జేఏసీ నెల్లూరు ఆధ్వర్యంలో మార్చి 4వ తేదీ నెల్లూరు లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాలు నందు “భారత రాజ్యాంగం – క్రైస్తవ మైనారిటీస్ హక్కుల– సవాళ్లు –కార్యాచరణ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేఏసీ నాయకులు డాక్టర్ కలివెల ఎలీషా కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ప్రముఖ సామాజికవేత్త ఫాదర్ పల్లితాన్ థామస్ గారు ముఖ్య వక్తగా మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు హొదాలను కలిగించిందని కానీ కొంతమంది మతోన్మాదులు ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తూ వారి రాజకీయ భవిష్యత్తును నిర్మించుకుంటున్నారన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఎలాంటి త్యాగాలు చేయని వారు నేడు దేశ భక్తులుగా దేశ సంరక్షులుగా చెప్పుకోవటం దురదృష్టం అన్నారు. లౌకిక దేశాన్ని హిందూ రాజ్యాంగ మార్చి భారత రాజ్యాంగం స్థానంలో మనువాద భావ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ఆర్ఎస్ఎస్ బిజెపి దాని అనుబంధం సంస్థలు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి దుర్మార్గమైన ఆలోచనలతో మైనారిటీలను అణిచివేస్తూ సమాజంలో అసమానతలను పెంచుతూ నిరంతరం సమాజాన్ని అస్తిత్వంలోకి నెట్టేస్తున్నారన్నారు. క్రైస్తవ మైనారిటీలు ప్రజాస్వామిక హిందువులు బిజెపి రాజకీయ రహస్య ఎజెండాను గుర్తించి రాబోయే ఎన్నికలలో బిజెపికి చరమగీతం పాడాలన్నారు. దేశంలో క్రైస్తవులు ముస్లింలను కమ్యూనిస్టులను అంబేద్కరిస్తులను బుద్ధిష్టులను దేశద్రోహులుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాల ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. సమావేశానికి విచ్చేసిన ప్రజా సంఘాలు సిపిఎం మూలం రమేష్ సిపిఐ రామరాజు ఏఐటియుసి జిలాని ఖాన్ సిఐటియు అజయ్ కుమార్ ఏపీ సి ఎల్ సి ఎల్లంటి వెంకటేశ్వర్లు కెసిపి నాయకులు మరియు క్రైస్తవ సంఘాలు ప్రతినిధులు దాసు మనోహర్ జాన్సన్ హను క్ క్రాంతి విల్సన్ డేవిడ్ శోబన్ ఉదయ్ కుమార్ భర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్న నాయకులు డా.సురేంద్రబాబు, బర్నబాసు పర్యవేక్షణలో జరిగింది. సమావేశంలో ప్రముఖ కళాకారుడు వేగూరు విజయకుమార్ పాడిన చైతన్యవంతమైన పాటలు సమావేశాన్ని ఆద్యంతము అలరించాయి

# చంద్రబాబు గారి అక్రమ అరెస్టుని తట్టుకోలేక మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం !

**వెంకటాచలం, మార్చి 4 ప్రజాతీర్పు**

సర్వేపల్లి నియేజికవర్గం వెంకటాచలం మండలంలోని కురిచెర్లపాడు గ్రామానికి చెందిన బొల్ల సుబ్బానాయుడు, పుంజులూరుపాడు గ్రామానికి చెందిన ఆరని నారాయణ రెడ్డి లు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గారి అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందారు. ఆయా కుటుంబాలను ఆదుకోవాలని నారా భువనేశ్వరి గారు “నిజం గెలవాలి” లో భాగంగా బాధిత కుటుంబాలకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ రోజు వేదాయపాలేం పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి కార్యాలయం నందు ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు 3 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది. తమకు ఆసరాగా నిలిచిన తెలుగుదేశం పార్టీకి కృతజ్ఞతలు తెలియజేసిన భాదిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండల అధ్యక్షులు గుమ్మడి రాజ యాదవ్, కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్, మామిళ్ళపల్లి శ్రీనివాసులు నాయుడు, యాకల రవి, మందా రమణయ్య, గిరి నాయుడు, పాపా నాయుడు, రామమూర్తి, సుధాకర్, వెంకట కృష్ణం నాయుడు, ఆరని మల్లికార్జున్ రెడ్డి, దాసి చక్రధర్, జగన్ మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

